క్లుప్తంగా

గడువులోపు సమస్యలు పరిష్కరించాలి



అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఓ వసంతబాబు

కళ్యాణదుర్గం: ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం పై నిర్లక్ష్యం వద్దని ఆయా శాఖల అధికారులకు ఆర్డీఓ వసంతబాబు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆయన పలు గ్రామాల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్జీలపై నిర్దేశించిన గడువులోపు స్థాయిలను బట్టి సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు.

కరెంటు సమస్య పరిష్కరించాలి

కళ్యాణదుర్గం: కురాకుల తోటలోని జగనన్న కాలనీలో కరెంటు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరారు. విద్యుత్ కార్యాలయంలో సోమవారం ఏడీ గురురాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ముదిగల్లు ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా అవుతుండటంతో ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో అధికారులు కళ్యాణదుర్గం టౌన్ సప్లయి ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. వెంటనే అధికారులు చొరవ చూపి కరెంటు సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు ఫయాజ్, నాగరాజు, లింగన్న, కుళ్లాయిస్వామి, విరుపాక్షి, అర్జున్, ప్రియాంక పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కోసం పూజలు



పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కళ్యాణదుర్గం రూరల్: మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో 4వ తేదీన ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం నియోజవర్గం వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని సోమవారం కళ్యాణదుర్గం సమీపంలోని అక్కమాంబ దేవాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరిటీ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, మండల కన్వీనర్ గోళ్ల సూరి, ఎంపీటీసీ సురేష్‌బాబు, మున్సిపాల్ విభాగం కన్వీనర్ మురళి, నాయకులు రాజు, బాబు, మల్లాపురం మల్లి, దొడగట్ట బసవరాజు, శ్రీకాంత్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వండి



డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

కణేకల్లు: అర్హులైన పేదలకు ఇంటి స్థలాలివ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీపీఐ మండల కార్యదర్శి ముల్లాసర్మస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదకు 3 సెంట్ల స్థలాన్ని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలో వచ్చి ఏడాది అయినా హామీ నెరవేర్చలేదన్నారు. అలాగే సూపర్ సిక్స్ హామీలతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

పాదయాత్రకు తరలిరండి



కార్యకర్తలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాయుడు

శెట్టూరు: ఆర్డీటీ పరిరక్షణకు 4వ తేదీ నుంచి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, ఎంపీపీ సోమనాథరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ వ్యవసాయ క్షేత్రంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 16 గ్రామ పంచాయితీల నుంచి కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు హరినాథరెడ్డి, శెట్టూరు తిప్పేస్వామి, ప్రతాప్, ఖాసీం, ఇమాంవలీ, ప్రకాష్, సర్పంచులు గొర్ల గాంగాధర, ఈరన్న, వెకంటేశులు, విరుపాక్షి, ఎంపీటీసీ నరసింహులు, ప్రహ్లాద, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



బెళుగుప్పలో పోస్టర్లను విడుదల చేస్తున్న పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాటిల్ శ్రీనివాస్



కణేకల్లులో పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉద్దేహాళ్‌లో పోస్టర్లు విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుందుర్పి: పోస్టర్లు విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వజ్రకరూరులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేద్దాం

కళ్యాణదుర్గం (కంబదూరు): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైంది. దీన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 4న కళ్యాణదుర్గంలో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కంబదూరు మండల కేంద్రంలో సోమవారం నాయకులు సమావేశమయ్యారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. 4వ తేదీనే ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణకు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన సేవ్ ఆర్డీటీ పాదయాత్ర సైతం ప్రారంభమవుతుందని, దాన్ని కూడా పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, ఎంపీపీ భీమేష్, వైస్ ఎంపీపీ సోమశేఖర్, సీనియర్ నాయకులు నీలి శంకరప్ప, సర్పంచులు గంగాధర్, అమర్, జిల్లా డాక్టర్ల సంఘం అధ్యక్షుడు బొమ్మయ్య, ఎంపీటీసీలు మల్లేశు, బసప్ప పాల్గొన్నారు.



కంబదూరు: వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ప్రభుత్వాన్ని నిలదీద్దాం

బొమ్మనహాళ్: సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా వంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. వంచనకు నిరసనగా నాలుగో తేదీ చేపట్టే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమ పోస్టర్లను సోమవారం ఉద్దేహాళ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ రామాంజినేయులు, జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షుడు వెంకటాక్షిపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు కోటేశ్వర రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వన్నూరుస్వామి, లక్ష్మీనారాయణ, వెంకటరెడ్డి, జి.ఎం.నాయుడు, సూర్యప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, కృష్ణ, ముక్కన్న, వెంకటేశులు, బసవరాజు, రామకృష్ణ, హనుమేష్, వన్నూరుస్వామి, సురేష్, తిప్పేస్వామి, దేవన్న, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: ఆర్‌డీటీని పరిరక్షించాలని కోరుతూ ఈనెల 4 నుంచి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మండల కన్వీనర్ హనుమంతరాయుడు అధ్యక్షతన స్థానిక గుడికల్లు స్వామి ఆశ్రమంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 4వ తేదీనే కళ్యాణదుర్గంలో చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మాజీ వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఎస్సీసెల్ డివిజన్ అధ్యక్షుడు తిప్పేస్వామి, ఐటీ విభాగం అధ్యక్షుడు మరిస్వామి, మండలపల్లి భీమప్ప, మేధావి వర్గం అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

'కూటమి ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు'

విడపనకల్లు: సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని ఎంపీపీ కరణం పుష్పావతి, పార్టీ కన్వీనర్ కురబ రమేష్, ఉప కన్వీనర్ బోయ నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 4వ తేదీన ఉరవకొండ పట్టణంలో తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నెలకే హామీలను నెరవేర్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా కూడా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, ఎంపీటీసీలు తిమ్మరాజు, కురుబ రాజశేఖర్, సర్పంచులు ఉమాశంకర్, రామాంజనరెడ్డి, రఘురాం, దేశాయ్ సిద్దార్థ, మడకశిర స్వామి దాస్, ఆంజనేయులు, హనుమంతు యాదవ్, తిమ్మారెడ్డి, హంపయ్య, బీసీ సెల్ నాయకులు గిరిబాబు, డిష్ వెంకటేశులు, శ్రీరాములు, షన్ముఖగౌడు, రామన్న, సోమశేఖర్, అశోక్, మల్లికార్జున రెడ్డి, మహేష్, కావలి వెంకటేశులు, బోయ నాగరాజు, పెద్దన్న, దామోదర్, ధనుంజయరెడ్డి, ఓబుళప్ప, మేకల రామాంజనేయులు, రాఘవేంద్ర, శ్రీనివాసులు, మంగలి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిరండి

కూడేరు: రెడ్‌బుక్ పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కల్గించేందుకే ఈనెల 4న 'వెన్నపోటు దినం' పేరిట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు. ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలను అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ఈనెల 4న ఉరవకొండలో నియోజకవర్గ సమన్వయ కర్త వై.విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీకి మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జిల్లా నేతలు వడ్డే గంగాదర్, మంజునాథ్ రెడ్డి, రంగారెడ్డి, రామాంజనేయులు, కేశన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: రాయదుర్గంలో ఈ నెల నాలుగో తేదీన నిర్వహించ తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కణేకల్లు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న పిలుపునిచ్చారు. కణేకల్లులోని పార్టీ కార్యాలయంలో సోమవారం 'వెన్నపోటు దినం' పోస్టర్లను వారు విడుదల చేశారు. చంద్రబాబూ మోసపూరితమైన హామీలిచ్చిన అన్ని వర్గాల ప్రజలనూ వంచించాడని మండిపడ్డారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు వేమన, హళ్లి నాగరాజు, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషారాణి, మండల యూత్‌విభాగం అధ్యక్షులు కురుబ తేజ, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి పుల్లంపల్లి పెద్దిరెడ్డి, పార్టీ ప్రచార విభాగం జిల్లా కార్యదర్శి కెంగుట రామిరెడ్డి, యర్రగుంట సర్పంచ్ వన్నూరమ్మ, నాయకులు హనుమంతప్ప, మారెంపల్లి మహేష్, లోకేష్‌గౌడ్, చిన్న సర్మస్, భీమిరెడ్డి, సంగప్ప, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాజీనామా చేయాలి.

వజ్రకరూరు: ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ తాలుకా అధ్యక్షుడు డిష్ సురేష్, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి భరత్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ భూమా ముష్టూరు రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు ఎంకె.గోవర్దన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్యాపిలి కిష్టప్ప, యువజన విభాగం మండల కార్యదర్శి ఎద్దాటి రమేష్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చంద్రానాయక్, సీనియర్ నాయకులు పట్టాభాజాపీరా, వెంకట్రామిరెడ్డి, ప్యాపిలి భీమప్ప, విజయ్‌కుమార్ నాయక్, శర్మస్‌వలి, ప్రభుదాస్ కమలపాడుచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విడపనకల్లులో పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బ్రహ్మసముద్రం: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పోస్టర్ల ఆవిష్కరణ

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాటిల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల జిల్లా నాయకులతో కలసి వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఏడీసీసీబీ మాజీ డైరెక్టర్ శివలింగప్ప, పార్టీ వికలాంగ కమిటీ అధ్యక్షుడు రాజేష్, సర్పంచులు రమేష్, ఎంపీటీసీ సురేష్, మాజీ సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు గోళ్ల సూరి, గోపాల్, వెంకటరెడ్డి, తిప్పేస్వామి, పురుషోత్తం రాజు, పాతన్న, పూల ప్రసాద్, అంగడి ఎర్రిస్వామి, సంతోష్ రెడ్డి, కరుణాకర్, నరిగన్న, తిమ్మారెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని కుర్లగుండ గ్రామంలో వెన్నుపోటు దినం పోస్టర్లను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి మాట్లాడుతూ 4వ తేదీన కళ్యాణదుర్గంలో చేపట్టనున్న ర్యాలీకి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేకర్‌రెడ్డి, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల సూరి , నాయకులు ఎర్రంపల్లి క్రిష్ణమూర్తి, గోపాల్‌రెడ్డి, చరన్, దొడగట్ట మురళి, మాజీ మండల కన్వీనర్ చనమల్ల, సర్పంచ్ శంకరప్ప, ఎంపీటీసీ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ఉరవకొండ: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా కౌలు రైతు సమస్యలను పరిష్కంచడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, అధ్యక్షుడు రంగారెడ్డి ఆరోపించారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేయాలన్నారు. అర్హులైన వారికి సీసీఆర్‌సీ కార్డులు జారీ చేయాలన్నారు. 90 శాతం సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కౌలు రైతులు

రేషన్ పంపిణీలో అవకతవకలు సహించం

బొమ్మనహాళ్: రేషన్ పంపిణీలో అవకతవకలు సహించబోమని తహసీల్దార్ మునివేలు హెచ్చరించారు. 'మొదటి రోజే.. చుక్కలు కనిపించాయ్' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ స్పందించి సోమవారం ఉద్దేహాళ్‌లో రేషన్ షాపులను తనిఖీ చేశారు. బియ్యం పంపిణీ ఎలా జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని డీలర్లకు సూచించారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు

కూడేరు: ఉరవకొండ డిపోకు చెందిన ఆర్డినరీ బస్సు సోమవారం మొరాయించింది. అనంతపురం నుంచి ఉరవకొండకు బయలుదేరిన బస్సు.. కూడేరు సమీపంలో ఉన్నట్టుండి నిలిచి పోయింది. ఎంత ప్రయత్నించిన బస్సు స్టార్ట్ కాలేదు. ఈ బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 30 మందికి పైగా ప్రయాణికులు రోడ్డుపై ఇబ్బంది పడుతూ వేరే బస్సు కోసం పడిగాపులు కాచారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

కణేకల్లు: ఎంపీడీఓగా విజయసింహారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ ఎంపీడీఓగా పని చేస్తున్న పీడీ శ్రీనివాసులు ఉద్యోగ విరమణ పొందిన విషయం విధితమే.

హెచ్చెల్సీ డీఈఈగా దివాకర్‌రెడ్డి

కణేకల్లు: కణేకల్లు హెచ్చెల్సీ సబ్‌డివిజన్ డీఈఈగా ఉన్నతాధికారులు దివాకర్‌రెడ్డిని నియమించారు.

ర్యాలీ భగ్నం దారుణం

రాయదుర్గంటౌన్: డీఎస్సీ పరీక్ష తేదీలను పొడిగించాలని బీసీవై రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిరుద్యోగులతో చేపట్టిన నిరసన ర్యాలీని పోలీసులు భగ్నం చేయడం దారుణమని రాయదుర్గం బీసీవై ఇన్‌చార్జ్ గౌని ప్రతాప్‌రెడ్డి ఖండించారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ నిర్మాణానికి విరాళం

కణేకల్లు: యర్రగుంటలో నిర్మించతలపెట్టిన యజ్ఞేరంగస్వామి ఆలయ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్ దంపతులు హరిజన వన్నూరమ్మ, హనుమంతు రూ.10,116 విరాళమిచ్చారు.

మామిడి అలంకరణలో జంబుకేశ్వరుడు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో స్వయంభు జంబుకేశ్వరస్వామికి సోమవారం విశేష అలంకరణలో పూజలు జరిగాయి. మామిడికాయలతో చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

హామీలు అమలు చేయాలి

రాయదుర్గంటౌన్: పేదలకు ఇంటి స్థలాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని సీపీఐ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంజీవప్ప, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించండి

రాయదుర్గంటౌన్: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

బాల్య వివాహంపై కౌన్సెలింగ్

రాయదుర్గం టౌన్: ఇటీవల రాయదుర్గం బాలికను గుమ్మఘట్ట మండలానికి చెందిన వ్యక్తి వివాహం చేసుకున్న నేపథ్యంలో బాలికతో పాటు కుటుంబ సభ్యులకు సోమవారం సీడీపీఓ పద్మావతి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికకు 18 ఏళ్లు పూర్తయ్యేవరకు అనంతపురంలోని సంరక్షణ గృహంలో ఉంచనున్నట్లు తెలిపారు.



పోలీసు బండి.. జగమొండి

కళ్యాణదుర్గం: కొన్నేళ్ల క్రితం కళ్యాణదుర్గం అర్బన్ పీఎస్‌కు ఓ బొలెరో వాహనాన్ని అధికారులు కేటాయించారు. స్టేషన్ అప్‌గ్రేడ్ అయిన తర్వాత ఎస్ఐ పోస్టు లేకపోవడంతో సీఐ స్థాయి అధికారికి ఆ వాహనాన్ని కట్టబెట్టారు. సోమవారం పెట్రోలింగ్‌కు వెళ్లేందుకు వాహనాన్ని స్థానికుల సాయంతో పోలీసులు తోయించి స్టార్ట్ చేయించాల్సి వచ్చింది.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వరా?

కూడేరు: అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తారా? అని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేశవ రెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. అర్హులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అధికారంలోకి వస్తే పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇళ్లు లేక అనేక మంది పేదలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాలు కోసం ఇప్పటికి పలుమార్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేసినా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీటీ సూర్యప్రతాప్ ఆందోళనకారులతో మాట్లాడారు. ఇంటి స్థలాలు లేని పేదలు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, విచారణ చేసి అర్హులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇంటి స్థలాలు కేటాయించకపోతే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా, తాలుకా నేతలు పెరుగు సంగప్ప, మల్లికార్జున, రమణ, మలరాయుడు, నారాయణమ్మ, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేశవ రెడ్డి

ఆర్డీటీని కాపాడుకుందాం

బెళుగుప్ప: ఆర్డీటీ సంస్థను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాటిల్ శ్రీనివాస్ తన గృహంలో పార్టీ జిల్లా, మండల నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణపల్లి తండా (గొంచి తండా) నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన ఆర్‌డీటీ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఏడీసీసీబీ మాజీ డైరెక్టర్ శివలింగప్ప, పార్టీ వికలాంగ కమిటీ అధ్యక్షులు రాజేష్, సర్పంచ్‌లు రమేష్, ఎంపీటీసీ సురేష్, మాజీ సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు గోళ్ల సూరి, గోపాల్, వెంకటరెడ్డి, తిప్పేస్వామి, పురుషోత్తంరాజు, పాతన్న, పూల ప్రసాద్, అంగడి ఎర్రిస్వామి, సంతోష్‌రెడ్డి, కరుణాకర్, నరిగన్న, తిమ్మారెడ్డి, నారాయణస్వామి, గురుమూర్తిరెడ్డి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీసీసీబీ మాజీ డైరెక్టర్ శివలింగప్ప

చేతి రాతపై శిక్షణ



చేతి రాతపై పిల్లలకు శిక్షణ ఇస్తున్న గ్రంథాలయాధికారిణి రాధారాణి

కూడేరు: చిన్నతనం నుంచి పిల్లల చేతి రాత బాగుంటే వారు సృజనాత్మకంగా, ఆత్మ విశ్వాసంతో ఉండడానికి దోహదపడుతుందని గ్రంథాలయాధికారిణి రాధారాణి పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో భాగంగా సోమవారం గ్రంథాలయంలో పిల్లలకు మంచి చేతి రాత కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి రాధారాణి మాట్లాడుతూ.. చేతిరాత బాగుంటే తలరాత మారుతుందన్నారు. అక్షరాలు గుండ్రంగా రాయడం ద్వారా చదవడానికి అర్థవంతంగా ఉంటుందన్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి వీలుంటుందన్నారు. చేతి రాత బాగున్న పిల్లలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో సిబ్బంది ఆరుద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దూడ మృతి

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని బోరంపల్లిలో సోమవారం ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో ఆవు దూడ చనిపోయింది. నష్టపరిహారం చెల్లించాలని బస్సు ఓనర్ గోపాల్‌ను అడగ్గా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని బాధిత రైతు ఆనం రామిరెడ్డి వాపోయారు. దీంతో గ్రామస్తులు బస్సు ముందు నిరసనకు దిగారు. పోలీసులు సర్దిచెప్పడంతో నిరసన విరమించారు. రూ.50 వేలు నష్టం వచ్చిందని ఆనం రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

● విరిగిపడ్డ స్తంభం.. హడలెత్తిన జనం



బొమ్మనహాళ్ మండలం గోనేహాళ్ క్రాస్ సమీపంలోని ప్రైవేట్ పాఠశాల పక్కన పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ స్తంభం సోమవారం సాయంత్రం విరిగిపడింది. ఇటీవల కురిసిన గాలివానకు ఒరిగిన స్తంభం ఒక్కసారిగా కిందపడగానే వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయి. దీంతో జనం భయాందోళనకు గురయ్యారు. అయితే ఎవ్వరికీ ఏ ప్రమాదమూ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యుత్ సిబ్బంది వచ్చి వైర్లు సరిచేశారు. – బొమ్మనహాళ్